
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 22 డిసెంబర్ 2023







## పారదర్శకంగా ఓటరు జాబితా


మాట్లాడుతున్న భాస్కర్

**నెల్లూరు:** ఓటరు జాబితాలోని క్లెయిములు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యమైన జాబితా రూపొందించాలని ఓటరు జాబితా సంక్షిప్త సవరణ-2024 జిల్లా అబ్జర్వర్ పోలా భాస్కర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ హాలులో ఓటరు జాబితాల సంక్షిప్త సవరణ-2024పై జిల్లా రోల్ అబ్జర్వర్ పి. భాస్కర్, కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి యం.హరి నారాయణన్‌తో కలిసి అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రోల్ అబ్జర్వర్ పి. భాస్కర్ పలు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, డిఆర్‌ఓ లవన్న, తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రేమ కుమార్, వైఎస్ఆర్సిపి ప్రతినిధులు శ్రీకాంత్ రెడ్డి, మందల వెంకట శేషయ్య, తలమంచి సురేంద్రబాబు, బిజెపి ప్రతినిధులు శ్రీనివాస్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధులు బాలసుధాకర్ ఉన్నారు.

## అంగన్‌వాడీల నిరసన దీక్షలు

-పదోరోజుకు చేరిన సమ్మె
-టిడిపి, కాంగ్రెస్ సంఘీభావం
-స్పందించని ప్రభుత్వం


ఉలవపాడులో..

**కందుకూరు:** అంగన్‌వాడీల నిరవధిక సమ్మె పదో రోజుకు చేరింది. గురువారం స్థానిక తహశీల్దార్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ మాట్లాడారు. తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు ఇస్తామని చెప్పిన సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదిశగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. నిన్న గాక మొన్న అధికారం చేపట్టిన తెలంగాణ ప్రభుత్వం అంగన్‌వాడీలకు 18వేలు వేతనాన్ని ఇస్తూనా, మినీ అంగన్వాడీ సెంటర్లను అప్ గ్రేడ్ చేసి 4 వేలు ఆయా పోస్టులు భర్తీ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిందన్నారు. ఆంధ్రలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలు చేయకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే చర్యలు జరిపి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారానికి ప్రయత్నాలు వేగవంతం చేయాలన్నారు. అనంతరం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీలకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. దీక్షల్లో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎ. గౌస్, జెవివి జిల్లా కుమార్ మాట్లాడారు. సిఐటియు నాయకులు ఎస్ పవన్ కుమార్, ఈ నిరాహార దీక్షలలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆర్ సరస్వతి, అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర నాయకురాలు ఏ అనురాధ, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) కందుకూరు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి, ఎస్.కె రహంతున్నీసా,ఏ. ప్రభావతి,ఆర్ శశికళ, ఏ అరుణ, ఎస్ సంపూర్ణ, కే రాధా, దామా అనూష, కే ఉమామహేశ్వరి, వి మస్తానమ్మ, కే మాధవి, కే మల్లేశ్వరి,జెబీ.రూబీ, కృష్ణమ్మ, కె అరుణ ఉన్నారు.

**ఉలవపాడు:** ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ఆందోళన పదో రోజు గురువారం కొనసాగింది. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కుమార్ నిరాహార దీక్షను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య ధోరణితో ఉంటూ బెదిరింపుల ద్వారా అంగన్వాడీలను లొంగదీసుకోవాలని చూడటం సరికాదన్నారు. వెంటనే అంగన్‌వాడీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, నిరాహార దీక్షలో ఆజా రెడ్డి,ఎస్‌కె పద్మజ, మార్తమ్మ,ఎస్‌కె అమీరున్నిసా, వి. రమణ, జె. పద్మశ్రీ,సిహెచ్ పద్మజ, జెట్టి వసంత,ఎస్ గీత,ఎ మౌనిక , వి. శ్రీదేవి కత్తి శారద , డి.వరలక్ష్మి, కే. తెరజ, కె.అనూరాధ టి ప్రశాంతి, యు.అన్నపూర్ణ పాల్గొన్నారు.

**నెల్లూరు:** ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం నాటికి పదో రోజుకు చేరింది. స్థానిక రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అక్కడ నుంచి అంగన్‌వాడీ సెంటర్లలో ప్రీ స్కూల్ పిల్లలకు అందజేసే ఆహార పదార్థాలన్నింటినీ ఒక మూటగా కట్టుకొని (ఇరుముడి) నెత్తిమీద పెట్టుకొని వినూత్న రీతిలో పిడి కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె శిబిరానికి చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన సభా కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ పది రోజుల నుంచి అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలు అమలు చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, రూరల్ ఎంఎల్‌ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేరుకొని సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ తమ కోర్కెల సాధన కోసం చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రెహానాబేగం, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నాయకులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్ ఉన్నారు.


కందుకూరులో..


నెల్లూరులో..


ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి నరేంద్ర, ఎం శ్రీహర్ష

## ఘనంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు

### నూతన కమిటీ ఎన్నిక

**నెల్లూరు:** ఎస్ఎఫ్ఐ జిల్లా 45 వ మహాసభలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా ఆ సంఘం కార్యదర్శి ఎ.అశోక్ హాజరై మాట్లాడారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి అనేక తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. మహాసభ తీసుకున్న నిర్ణయాలను అన్ని మండలాల్లో అమలు చేయాలని నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీకి సూచించారు. ఎస్ఎఫ్ఐ 45 వ జిల్లా మహాసభలో సంక్షేమ హాస్టల్స్ కు సొంతభవనాలు నిర్మించాలని, మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, నాడు - నేడు ద్వారా హాస్టల్స్ లో మౌలిక వసతులు కల్పించాలని, స్కూల్,కాలేజీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి. పెండింగ్ లో ఉన్న నాడు నేడు వర్క్ పూర్తి చేయాలని, నియోజకవర్గానికి ఒక డిగ్రీ కళాశాల,ప్రతి మండలానికి జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదం తెలిపారు. మహాసభ అనంతరం 16మందితో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వి.నరేంద్ర, ఎం.శ్రీహర్ష, ఉపాధ్యక్షులుగా బి.సంతోష్, సహాయ కార్యదర్శులుగా చరణ్, కిరణ్, జిల్లా కమిటీ సభ్యులుగా ఉదయ్, మనోజ్, సుమన్,చక్రి,కిరణ్, బాషా,అజయ్‌లను ఎన్నిక చేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు , సభ్యులు పాల్గొన్నారు.

### జెన్కో యూనిట్‌లో కూలిన హాపర్



**ప్రజాశక్తి-ముత్తుకూరు:** నేలటూరు ఏపీ జెన్కోలో థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి యూనిట్లో హాపర్ కూలిపోయిందని ఏపీ జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఎం.మోహన్‌రావు గురువారం తెలిపారు. బూడిద తొలగించకపోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుందన్నారు. మెయింటెనెన్స్ నిర్వహిస్తున్న నాగార్జున ఇంజినీరింగ్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ నిర్లక్ష్య వైఖరి, ఉన్నతాధికారులతో కుమ్మక్కు కావడం, అధికార పార్టీ నాయకుల అండ ఇందుకు కారణమన్నారు.దీనిపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మొదటి యూనిట్ విద్యుత్ ఉత్పత్తిని వెంటనే పున: ప్రారంభించాలన్నారు. బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలని తెలిపారు. .

## రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వాలి : సిపిఎం


నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**నెల్లూరు :** నగర నియోజకవర్గ పరిధిలో పేద మధ్యతరగతి నివసించే ప్రాంతాలలో "రిజిస్ట్రేషన్ పట్టాలు" ఇవ్వాలని కోరుతూ 16వ డివిజన్లోని గుర్రాలు మడుగు సంఘంలో స్థానిక ప్రజలతో ధర్నా కార్యక్రమాన్ని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు . గురువారం నిర్వహించిన ఈ సామూహిక ధర్నాలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,16 డివిజన్ శాఖ కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడారు. నగర నియోజకవర్గ పరిధిలో సామాన్య పేద మధ్య తరగతి ప్రజలు నివసించే వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ తదితర ప్రాంతాలలో ఒక్కచోట కూడా రిజిస్ట్రేషన్ సౌకర్యం కలిగిన పట్టాలు లేవన్నారు. రిజిస్ట్రేషన్ పట్టాలు ఇచ్చేంతవరకు సిపిఎం పార్టీగా ఉద్యమం చేపడతామని అన్నారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి. సూర్య నారాయణ, నగర కమిటీ సభ్యులు బీపీ నరసింహ, శాఖ కార్యదర్శి సంపూర్ణమ్మ, సుధాకర్, నారాయణ,శ్రీనివాసులు, మస్తానమ్మ, పద్మ,లక్ష్మి, కుమార్ ఉన్నారు.

## విద్యా రంగానికి పెద్దపీట : కాకాణి

**ప్రజాశక్తి-నెల్లూరు :** రాష్ట్రంలో ప్రయివేటు పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి నుంచి ట్యాబుల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, జిల్లా కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ పాల్గొన్నారు. 8వ తరగతి విద్యార్థులకు బైజుస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ లను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి గోవర్ధన్ రెడ్డి మీడియా తో మాట్లాడుతూ ప్రభుతం విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఇఓ గంగాభవాని, సమగ్ర శిక్ష ఏపీసి ఉషారాణి, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**నెల్లూరు :** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని వెహికల్ షెడ్ ప్రాంతంలో చెత్త వాహనాల డ్రైవర్లు ధర్నా చేపట్టారు. గురువారం ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ( సిఐటియు ) నగర్ కమిటీ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థలోని చెత్తను తరలించే వాహనాలు డ్రైవర్లు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఇచ్చి హామీ మేరకు తక్షణమే పర్మినెంట్ చేసే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎం సునీల్, ఎం అశోక్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు రమేష్,సుబ్బు, మనోజ్,షఫీ, శ్రీనాద్, శ్రీనివాసులు పాల్గొన్నారు

## సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరణ

**ప్రజాశక్తి- కందుకూరు :** కందుకూరు సబ్ కలెక్టర్ గా గురువారం గొబ్బిల విద్యాధరి బాధ్యతలు తీసుకున్నారు. ఐఎయస్ శిక్షణ పూరి చేసుకున్న విద్యాధరికి మొదటి ఫోస్టు కందుకూరులో ఇచ్చారు. ఇప్పటి వరకు కందుకూరు సబ్ కలెక్టర్‌గా పనిచేసిన ఎస్ఎస్ శోభికను బదిలి చేశారు.

## కొనసాగుతున్న అవట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె



**ప్రజాశక్తి-నెల్లూరు :** సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చేసిన హామీలను ప్రస్తుత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసే వరకూ తాము చేపట్టిన నిరవధిక సమ్మెను విరమించబోమని ఎపి సర్వ శిక్షా అభియాన్ కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండో రోజు సమ్మె యథాతథంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాద యాత్రలో కాంట్రాక్టు వాళ్లందర్నీ రెగ్యులర్ చేస్తానని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రతి ఒక్కరూ గౌరవంగా బ్రతికే విధంగా చేస్తానని చెప్పి ఈరోజు అధికారంలోకి వచ్చాక చేసిన హామీలు విస్మరించడం సరికాదన్నారు. ఉపాధ్యాయ, సంఘాలు ఎపిటిఎఫ్, బిటిఎ, యుటిఎఫ్, సిఐటియు సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. సిఆర్‌ఎంటి రామారావు, ఎంఐఎస్ పిచ్చిరెడ్డి, డిటిఈఒ బాలకృష్ణ, జెఏసి నాగేశ్వరరావు, సిఆర్‌ఎంటి, పిటిఐలు ఉన్నారు.

## పన్నులు చెల్లించండి: కమిషనర్


**ప్రజాశక్త-కందుకూరు :** కందుకూరు పురపాలక సంఘానికి 2023 - 2024 రెండో అర్ధ సంవత్సరము వరకు చెల్లించాల్సిన ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను , నీటి పన్నులు ఈ నెల 31 లోపు పెనాల్టీ లేకుండా చెల్లించవచ్చునని కమిషనర్ మనోహర్ తెలిపారు.. జనవరి 01, 2024 నుంచి చెల్లించాలంటే 2శాతం పెనాల్టీ పడుతుందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి పన్నులు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దాణా పంపిణీ



**ప్రజాశక్తి-కందుకూరు :** మాచవరం రైతుభరోసా కేంద్రంలో ఎస్‌సి, ఎస్‌టి పశుపోషకులకు ఉచితంగా దానామతం గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎంపిపి ఇంటూరి సుశీల, జెడ్‌పిటిసి తోట్టెంపూడి అనసూర్య, ఎంపిటిసిలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో మాచవరం ఎంపిటిసి శ్రీని వాసులురెడ్డి, పశుసంవర్ధక శాఖ సహాయ సమాచాలకులు డా. కోటేశ్వరరావు మాట్లాడారు. మండల పశువైద్యధికారి డా. ఎంతోటి. చెన్నకేశవులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎంపిపి ప్రతినిధి ఇంటూరి. మాధవరావు, జడ్పీటీసీ ప్రతినిధి శ్రీనివాసరావు ఉన్నారు.

## ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు



**ప్రజాశక్తి- కందుకూరు :** జిల్లా మైనారిటీ జాయింట్ సెక్రెటరీగా షేక్ మస్తాన్‌వలి నియమితులయ్యారు. షేక్ మస్తాన్ వలి ఎంఎల్ఏ మానుగుంట మహీధర్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కతజ్ఞ తలు తెలిపారు. మస్తాన్ వలి మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. ఆయన ఎంఎల్ఎ మాను గుంట మహీధర్‌రెడ్డి, సిఎం జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కందుకూరు పట్టణంలో ఉన్న వైసిపి నాయకులు ముఖ్య నేతలు ఉన్నారు.

## ఆలయ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

**తోటపల్లిగూడూరు :** మండలంలోని వరిగొండ దేవల్లాల మిట్ట ప్రాంతంలో వెలసిన శ్రీ బ్ర హ్మేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూమిని అదే ప్రాంతానికి చెందిన వ్యక్తి ఆక్ర మించుకొన్నాడు. ఆలయ భూమి ఆక్రమణపై బ్రాహ్మేశ్వర స్వామి దేవ స్థానం ఎగ్జిక్యూటివ్ అథా రిటీ వరిగొండ నాగేశ్వరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## వైసిపి జెండా ఆవిష్కరణ

**నెల్లూరు అర్బన్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 19వ డివిజన్‌లోని రామ లింగా పురంలో గురువారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. రామలింగపురంలోని 1వ సచివాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. వైసిపి జెండాను ఆవిష్కరించారు. డివిజన్ ముఖ్యనాయకులు వారాల లక్ష్మీనారాయణ, పచ్చ రవి తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

**పొదలకూరు :** పొదలకూరు మండలంలో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించాలని, ఖాళీగా పోరంబోకు భూములను పేదలకు పంచి పట్టాలు ఇవ్వాలని సిపిఎం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొదలకూరు సిపిఎం మండల కమిటీ సమావేశం గురువారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్, పొదలకూరు ఏరియా పార్టీ ఇన్‌ఛార్జి పెంచల నరసయ్య, మండల కార్యదర్శి బి. మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అనేక గ్రామాల్లో ఉన్నటువంటి భూ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతు సమస్యలు, వ్యవసాయ కూలీల సమస్యలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ సందర్భంగా చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ ప్రజలు అనేక రకాల భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగు తున్నారన్నారు. ఒకరి భూమి మరొకరి పేరు మీద ఉందన్నారు. కొందరు కొన్ని ఫేక్ పట్టాలు సృష్టించారన్నారు. బైనామాలు రైతుల పేరుతో రిజిస్ట్రేషన్ కావడం లేదన్నారు. తాటిపర్తి పంచాయతీ పరిధిలోని బత్తులపల్లి పా డులో 134 ఎకరాల మేత పోరంబోకు భూమి ఉందన్నారు. చాలా సంవత్సరాలనుంచి అనేకమంది పేదలు ఆ భూములను తలా ఎకరా తీసుకుని సాగు చేసుకుంటున్నారన్నారు. ఆ ఈ భూమిని మేత పోరంబోకు నుంచి అనాధీనంగా మార్చి సాగు చేసుకుంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఎం మండల కమిటీ తీర్మానించింది.


మాట్లాడుతున్న సిపిఎం నేత చంద్ర రాజగోపాల్

అంగన్‌వాడీల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని సిపిఎం సీనియర్ నేత చంద్ర రాజగోపాల్ పేర్కొన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పున నుసరించి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలన్నారు. నాయకులు దువ్వూరు రంగయ్య, జి.మణి దాసు, పాండు, పెంచలయ్య, ఎల్లయ్య ఉన్నారు.

## ఉద్యోగాలకు 'ప్రకాశం' విద్యార్థులు ఎంపిక



**కందుకూరు :** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న హుండాయ్ కంపెనీ సర్వీస్ ఇంజనీర్లుగా 34 మందిని తమ విద్యార్థులను ఎంపిక చేసుకుందని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఈ మేరకు గురువారం నియామక పత్రాలు అందాయన్నారు. ఏడాదికి రూ 2.40 లక్షల వార్షిక వేతనంతో వీరు పని చేయాల్సి ఉంటుందని కంపెనీ హెచ్‌ఆర్‌లు సిద్ధిక్, కుతుబ్ వెల్లడించారు. మెకానికల్ విద్యార్థులు 24 మంది, ఎలక్ట్రికల్(ఇఇఇ) విద్యార్థులు 10 మంది మొత్తం 34 మందిని ఎంపిక య్యారని రామయ్య వివరించారు. ప్లేస్మెంట్ ఆఫీసరు బాలకష్ణ(యంబిఎ), అకడమిక్స్ ఇన్ చార్జ్ ఎస్.ఎం. మీరావలి, మెకానికల్ లెక్చరర్ కే.కోటయ్యలు పాల్గొన్నారు.

### 'విఆర్' కళాశాలను కొనసాగించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు :** పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రాంతీయ విద్యాకేంద్రాన్ని నిర్వహించాలని, అదే సమయంలో విఆర్ కళాశాలను, హైస్కూల్‌ను యథతథంగా కొనసాగించి విద్యాబోధన నిర్వహిం చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విఆర్ విద్యా సంస్థల పరిరక్షణ, అభివృద్ధి కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ కమిటీ సభ్యులు కలెక్టర్ ఎం.హరినారాయణన్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. విఆర్ విద్యా సంస్థల పరిరక్షణ, అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, అధ్యక్షులు మల్లిరెడ్డి శ్రీనివాసులు, శిఖరం నరహరి తదితరులు పాల్గొన్నారు.

## పలుచోట్ల చెకుముకి టాలెంట్ టెస్ట్

**తోటపల్లిగూడూరు :** జనవిజ్ఞాన వేదిక మండల స్థాయిలో తోటపల్లి గూడూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం చెకుముకి టాలెంట్ పరీక్ష నిర్వహించింది. మండల విద్యాశాఖ అధికారి జయరాం నాయుడు పర్యవేక్షణలో ఈ పరీక్ష జరిగింది. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎన్.పి. సి ఉదయ భాస్కరరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఫణి కుమార్, జి శ్రీనివాసులు రెడ్డి, అన్నం వెంకటేశ్వర్లు ఉన్నారు. విజేతలక సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. మండల స్థాయిలో జరిగిన సదరన్ ఇండియా సైన్స్ కాంపిటీషన్స్,( సైన్స్ ప్రదర్శన) లో తోటపల్లి గూడూరు మండలం చెన్నపల్లిపాలెం హైస్కూల్ విద్యార్థిని బి. లాలస అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది.

**పొదలకూరు :** జెవివి చెకుముకి సైన్స్ సంబరాలు-2023 పేరున నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. మొత్తం 12 పాఠశాలల నుంచి గ్రూపునకు ముగ్గురు విద్యార్థులు చొప్పున 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

**కందుకూరు :** మండల స్థాయిలో గురువారం జరిగిన చెకుముకి టాలెంట్ టెస్ట్ పరీక్షలలో కందుకూరు బిఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులు ఐ శ్రుతి (10వ తరగతి), డి రక్షణ (9వ తరగతి) , కె.సాయి సాహిత్య (8వ తరగతి) లు ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకుని జిల్లా స్థాయి కి ఎంపికయ్యారని విద్యాసంస్థ ల చైర్మన్ ఉన్నం భాస్కర రావు తెలిపారు. వారిని ( కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్స్ జి బాల భాస్కరరావు, బినరేంద్ర బాబు అభినందించారు.


లింగసముద్రంలో..

**లింగసముద్రం :** కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ పరీక్షను గురువారం నిర్వహించారు. జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షులు జి. మహేంద్ర పరీక్ష నిర్వహిం చారు. ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎం.కొండయ్య మాట్లాడారు. ఇలాంటి పరీక్షలు విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయ డానికి దోహదపడ తాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కిశోర్,లక్ష్మీగీతిక,సాయివివేక్,ప్రవేట్ పాఠశాలల పరువున పెదప వనిలోని శ్రీప్రతిభ బాల విద్యాలయం విద్యార్థులు మహిత,సుప్రియ,తేజశ్వంత్ మొదటి స్థానం పొందారు. వీరు జనవరి 7న జరిగే జిల్లా స్థాయి పరీక్షకు హాజరవుతారని జెవివి జిల్లా నాయకులు టివి.కృష్ణకుమార్ తెలిపారు. కిలారి వెంకటేశ్వర్లు, కె.ప్రభాకర్,ప్రదీప్‌రాజ్, రసూల్,మాల్యాద్రి ఉన్నారు.


నెల్లూరులో...

**నెల్లూరు :** స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది నగర స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. ෆ ముఖ్య అతిథులుగా డాక్టర్ల ఎస్‌కె.కాలేషా, డాక్టర్ రమేష్, డాక్టర్ ఎండి. రషి, డాక్టర్ కె.శ్రీనునాయక్, ఎ. విజయ్ కుమార్, సిహెచ్.కష్ణ, విద్యాచరణ్, మాదా రాము, మోహన్ రెడ్డి, బాల కష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు రగ్గులు పంపిణీ



**ఉలవపాడు :** మండలం పరిధిలోని పలు గ్రామా ల్లో గిరిజన పేద కుటుంబాలకు కందుకూరు పట్టణానికి చెందిన కిడ్స్ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో వందమందికి గురువారం రగ్గులు పంపిణీ చేశారు. కరేడు పోలుకట్ట సంఘం, ఆకుతోటసంఘం, తాతయ్య సంఘం, ఉలవపాడు లోని హైస్కూల్ సంఘం, వరిగసేను సంఘం,రాజుపాలెం చాగోలు గ్రామంలో ఉన్నరైల్వే గేట్ దగ్గర ఉన్న యానాదులకి రగ్గులు పంపిణీ చేశారు. కిడ్స్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు దోప్పలపూడి జోబ్ మాట్లాడారు. కిడ్స్ మినిస్ట్రీస్ కోశాధికారి వర్మ పిచ్చయ్య, గ్రామ పెద్దలు జలదంకి జోసఫ్ కుమార్, ఎం ప్రశాంత్ కుమార్, పి రవీంద్ర ఉన్నారు.

## ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

**ప్రజాశక్తి-కందుకూరు :** కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలో సైన్స్ ఫెయిర్ గురువారం జరిగింది. ఉపవిద్యాశాఖాధికారి ఏ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖ అధికారి కె సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం నరసింహమూర్తి, హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయులు దామా లక్ష్మీనారాయణ సైన్స్ ఫేర్ ను ప్రారంభించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు బాల బాలికలలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించుటకు, సాంకేతిక పరిజ్ఞానం ను పెంపొందించుటకు ఎంతగానో దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని హైస్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**నెల్లూరు :** నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం కుష్టు వ్యాధి నివారణ సర్వేపై గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టరు ఎం. పెంచలయ్య, జిల్లా కుష్టు నిర్మూలన, ఎయిడ్స్ టీపీ నియంత్రణ అధికారి డాక్టరు ఖాదరవల్లి పాల్గొన్నారు. ఈ నెల 27వ తేది నుంచి జనవరి 12వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఆర్‌టిసి ఉద్యోగుల ధర్నా




**నెల్లూరు :** స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయం ఎదుట ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ ధర్నాలో ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కట్టా సుబ్రహ్మణ్యం మాట్లాడారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు కష్ణారావు మాట్లాడారు. జిల్లా అధ్యక్షులు నంద్యాల రాజశేఖర్, కార్యదర్శి ఏ. కష్ణయ్య,జిల్లా నాయకులు దశరథ, కే.కే.మూర్తి,తాత్తరావు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**నెల్లూరు :** నెల్లూరు టౌన్ విద్యుత్ వినియోగదారులకు చిరకాల స్వప్నమైన 132 కెవి సబ్ స్టేషన్ ఇటీవలే మంజూరైందని, మంజూరైన ఆ స్థలాన్ని ఎపి ఎలక్ట్రిసిటీ రెగ్యులేరిటీ కమిషన్ సభ్యులు ఠాకూర్ రామ సింగ్ పరిశీలించారు. గురువారం నగరంలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. సూపరింటెంటింగ్ ఇంజనీర్ వి.విజయన్, ట్రాన్స్ కో ఎస్.ఈ. శ్రీనివాస్, నెల్లూరు టౌన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ సోమశేఖర్ రెడ్డి ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ శ్రీధర్,మధు,కిరణ్ అసిస్టెంట్ ఇంజనీర్ దామోదర్ పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ చీఫ్ జనరల్ మేనేజర్ కోటశేఖర్ రాజ ధర్మజ్ఞాని టౌన్ 2 విద్యుత్ రెవెన్యూ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.

## బస్సుల కండీషన్ బాగుండాలి



**ప్రజాశక్తి-కందుకూరు :** కాంట్రాక్టు క్యారేజీ వాహనాల యజమానులతో కందుకూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి వారి కార్యాలయంలో గురు వారం సమావేశము జరిగింది. కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడారు. కందుకూరు పరిధిలో 12 కాంట్రాక్టు క్యారేజీ బస్సులు ఉన్నాయన్నారు. కాంట్రాక్టు క్యారేజీ వాహనముల బయలు దేరుటకు ముందుగానే వాహనము యొక్క పూర్తి మెయింటెనెన్సు చూసుకోవాలన్నారు. శబరిమల సీజన్ కావునా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

## విద్యాభివృద్ధికి కృషి



**కందుకూరు :** కందుకూరు మండల విద్యాశ ాఖాధికారి కార్యాలయంలో డివిజన్ స్థాయి లోని అన్ని మండలాలలోని దివ్యాంగుల విద్యార్థులకు గురువారం ట్యాబులు పంపిణీ చేశారు. నెల్లూరు జిల్లా సమగ్ర శిక్ష సిఎంఒ పెంచలయ్య, ఉపవిద్యా శాఖాధికారి ఏ శ్రీనివాసరావు మాట్లాడారు. ఏమి ఓ కే సుబ్బారెడ్డి మాట్లాడారు. ఎంఈఓ-1 ప్రసాదరావు, ప్రత్యేక శిక్షకులు ప్రియాంక ఉన్నారు.

## లాటరీ పద్ధతిలో గదుల కేటాయింపు



**కందుకూరు :** రైతు బజారులో ఉన్న షాపుల గడువు ముగియటంతో గురువారం లాటరీ పద్ధతి ద్వారా అర్హులైన వారికి షాపులను కేటాయించారు. ప్రతి ఏడాది 11వ నెలకి గడువు ముగియటంతో 12వ నెలలో లాటరీ పద్ధతిని నిర్వహిస్తారు. జిల్లా మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ ఎడి అనిత కుమారి, జాయింట్ మార్కెటింగ్ అసిస్టెంట్ హఫీజ్, కందుకూరు మార్కెటింగ్ సెక్రటరీ శ్రీనివాసులు, ఎస్టేట్ ఆఫీసర్ పద్మనాభం, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 2 కే ఎడ్వర్డ్ ఆధ్వర్యంలో లాటరీని ప్రశాంతంగా నిర్వహించారు.

## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు


కందుకూరులో..

**కందుకూరు :** సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడు కలను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొని 51. కేజీల భారీ కేకును కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య కట్ చేశారు. నాయకులు షేక్ రఫీ,గణేశం గంగి రెడ్డి, షేక్ ఖాదరబాషా, కిషోర్ ఉన్నారు.

**నెల్లూరు అర్బన్ :** సిఎం వైఎజ్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మాగుంట లే అవుట్‌లోని వైసిపి జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మేయర్ స్రవంతి ,విజయ డైరీ ఛైర్మన్ రంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

**వలేటివారిపాలెం :** వలేటివారిపాలెం వైసిపి మండలఅధ్యక్షులు పరిటాల వీరాస్వామి అధ్యక్షతన జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక ఆధ్వర్యంలో గురువారం సిఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరిగాయి. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హాజరై భారీ కేకును కట్ చేశారు.



**ఉలవపాడు :** మండలంలో జగన్ మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం కరేడు, భీమవరం, చాకిచెర్ల, బద్దిపూడి, ఉలవపాడులో వైఎస్ఆర్ విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామాలసింగారెడ్డి మండల వైఎస్ఆర్ అధ్యక్షులు ఎ పోతురాజు మండల వైస్ ఎంపీపీ సయ్యద్ ఫజల్ పాల్గొన్నారు.

## దొరువును కాపాడండి సారూ..

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట:** అక్రమార్కుల చేర నుంచి తాము పూర్వీకుల కాలం నుంచి వినియోగించుకుంటున్న పంచాయతీ దొరువును అధికారులు చొరవ తీసుకొని కాపాడాలని మండలంలోని నరసాపురం గ్రామస్తులు ఆవేదన చెందారు. గురువారం మండలంలోని నరసాపురంలోని దొరువు ప్రాంగణంలో రైతులు, గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏళ్ల నాటి బ్రిటిష్ కాలం నాటి దొరువును అక్రమార్కుల ఆక్రమణ నుంచి కాపాడాలంటూ నినాదాలు చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్వేనెంబర్ 163/1,164,1 లలో 1,10 సెంట్ల స్థలంలో పంచాయతీ దొరువు ఉండేదన్నారు. ఆదొరువును గ్రామస్తుల అవసరార్థం వివిధ రకాలుగా చుట్టుపక్కల రైతులకు నీరును అందించేందుకు, పశువులను కడుక్కునేందుకు, కర్మక్రుతులు నిర్వహించేందుకు, వర్షపు నీరు ఎక్కువైతే నీటిని నిలువ చేసుకునేందుకు ఉపయోగించుకునే వాళ్లమని తెలిపారు. దొరువుపై కన్నేసి కొందరి అధికారుల అండతో కొంచెం కొంచెంగా ఆక్రమిస్తున్నారని వాపోయారు. ఇప్పటికే దొంగ పత్రాలు సష్టించి దొరువులోని కొంత భాగాన్ని వారిపై దొంగ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారన్నారు. ఈస్థలంలోనే అక్రమ కట్టడాన్ని కూడా అధికారుల అండతో దర్జాగా నిర్మిస్తున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో తామే దొరువు స్థలానికి హద్దులు ఏర్పరుస్తామని తెలిపారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కబ్జాదారుల చర నుంచి దొరువును కాపాడి గ్రామస్తులకు అందించాలని, లేనిపక్షంలో కుల మత తారతమ్యాలు చూడకుండా గ్రామంలోని ప్రజలందరూ ఏకమై పెద్ద ఎత్తున నిరసన తెలుపుతానని హెచ్చరించారు. నిరసనలో నరసాపురం సర్పంచ్ తాతా సురేంద్ర, బీసీ సెల్ నాయకులు గంపల అనిల్, నాసిన రమేష్, గంపల రఘురామయ్య, వెంకటేశ్వర్లు, గంపల చక్రవర్తి, తోకల మురళి, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

## పాడి రైతులకు అవగాహన

**ప్రజాశక్తి-కోవూరు** :గ్రామీణ ప్రాంతాల్లో పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచేలా పాడి రైతుల్లో అవగాహన కల్పించేలా పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగమణి అన్నారు. కోవూరులోని శాంతినగర్లోని పశు వైద్యశాల సమావేశ మందిరంలో గురువారం పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న పశు సహాయకులు వారి వారి పరిధిలో రైతులకు ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా అందించే వివిధ పథకాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో వీఏఏ సజ్జాద్, పశు సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులు దృష్టి సారించాలి

**ప్రజాశక్తి-కోవూరు:** సమాజంలో వస్తున్న మార్పునకు అనుగుణంగా నూతన శాస్త్ర సాంకేతిక రంగాలపై విద్యార్థులు దృష్టి సారించి దేశ అభివద్ధికి పాటుపడాలని డిప్యూటీ డీఈఓ ప్రసన్నలక్ష్మి అన్నారు. కోవూరు మండలం, గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా స్థాయిలో కౌశల్ 2023 క్విజ్ పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్య ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మంచి ప్రగతి సాధించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి క్విజ్ పోటీల కారణంగా విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపున్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి క్విజ్ పోటీలు నిర్వహించిన విజ్ఞానభారతి సంస్థను, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. జిల్లాలోని నలుమూలల నుంచి 36 స్కూల్ టీమ్లు ఈ క్విజ్ పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.సందీప్కుమార్, ఉపాధ్యాయ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పి. రమేష, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ జి. గాయత్రి, కౌశల్ జిల్లా సమన్వయకర్త ఆర్ఆర్ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు అండగా రెడ్ క్రాస్


**ప్రజాశక్తి-కావలి:** ప్రకృతి వైపరీత్యాలు, ఇతర ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ పేర్కొన్నారు. ఇటీవల వెంగళరావునగర్, జంగాల కాలనీలో జరిగిన అగ్నిప్రమాద బాధితురాలు దుడ్డు వరలక్ష్మికి, వారి పిల్లలకు సుమారు ఐదు వేల రూపాయల విలువైన పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా రవిప్రకాష్ మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో వరలక్ష్మి కుటుంబం మినహా కోల్పోయిందన్నారు. వారికి రెడ్ క్రాస్ జిల్లా శాఖ సమకూర్చిన తక్షణ సహాయ కిట్ ను వెంటనే అందజేయడం తో పాటు ముగ్గురు పిల్లలకు రెండు జతల రెడీమేడ్ దుస్తులు అందజేశామన్నారు. ప్రస్తుతం ఆడ, పదవ తరగతి చదువుతున్న వరలక్ష్మి కుమారులకు ఐదు వేల రూపాయలు విలువచేసే పాఠ్యపుస్తకాలు,నోటుపుస్తకాలు, బ్యాగులను ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ ఆర్థిక సహకారంతో అందజేశామన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన కుమారులకు తమ కళాశాలలో ఇంటర్మీడియట్ నర్సింగ్ ఒకేషనల్ కోర్స్ లో ఉచిత ప్రవేశం కల్పిస్తామని డాక్టర్ కూరపాటి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఆ కుటుంబం కుదుటపడే వరకు రెడ్ క్రాస్ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ కె మాధవరెడ్డి, డాక్టర్ టి కష్ణారావు, బివిఎస్ ప్రసాద్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్సు పరిశోధనలు విద్యార్థులు చేపట్టాలి

**ప్రజాశక్తి-కోవూరు:** విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ చూపి బాల శాస్త్రవేత్తలుగా తయారు కావాలని ఎంఇఒ-2 వై.చెంచులక్ష్మమ్మ తెలిపారు. పడుగుపాడు రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం మండలస్థాయి సైన్స్ ఫేర్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైన్స్ లేని మానవ జీవిత మనుగడ ఉండదని ఎంతో ఉపయోగకరమని అనేకమంది శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు వారి అడుగుజాడల్లో పయనించాలన్నారు. ఇటువంటి సైన్స్ ప్రయోగాల వలన విద్యార్థుల నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని అలవరచుకుని తమలో దాగి ఉన్న ప్రతిభ్యాన్ని వెలికి తీసేందుకు ఇటువంటి వేదికలు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, జెవిఆర్ సైన్స్ ఉపాధ్యాయులు డాక్టర్ ఖాదర్ బాషా, తదితరులు ప్రసంగించారు. గురువారం మండలస్థాయి సైన్స్ ఫేర్ పోటీల్లో జెవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రెండు ప్రయోగాలు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, టి. రాజేశ్వర, విద్యార్థులు ఉన్నారు.

## పలుచోట్ల చెకుముకి టాలెంట్ టెస్టు

**ప్రజాశక్తి-కావలి:** పట్టణ జనవిజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ భవన్ 'లో పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం మండల స్థాయి " చెకుముకి టాలెంట్ టెస్ట్ " ఘనంగా జరిగింది. గౌరవాధ్యక్షులు డాక్టర్ బి. రవికుమార్" టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాల"ను ఆవిష్కరించి, జనవిజ్ఞాన వేదిక లక్ష్యాలను, శాస్త్రీయ దక్పథాన్ని వ్యాప్తిచేయడం కోసం జనవిజ్ఞానవేదిక రెండు దశాబ్దాలకు పైగా చేస్తున్న కషిని గురించి చెప్పారు. ప్రజలు జనవిజ్ఞాన వేదికలో ముమ్మురంగా సభ్యులుగా చేరి, మూఢ విశ్వాసాల నిర్మూలన చేస్తూ సమాజాభివృద్ధిలో పాలు పంచు కోవాలని చెప్పారు.టాలెంట్ టెస్ట్ లో కావలి పట్టణ ,గ్రామీణ 29 పాఠశాలల నుండి ముగ్గురు ఒక టీముచొప్పున 87మంది విద్యార్థులు , హాజరయ్యారు.ఆ యా పాఠశాలల ఉపాధ్యాయులు టాలెంట్ టెస్ట్ జరిగిన ప్రాంగణానికి వచ్చారు .జన విజ్ఞాన వేదిక సభ్యులు జానకి రామ్, కె.నారాయణ, కల్యయ్య, జాన్, సి.శరద, ఎం.వి.ఎస్.ప్రసాదరావు, ఖాదర్వలీ, మొగల్ సలీంబేగ్, ఎస్ కె బాషా, సుబ్బారావుశర్మ , వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

**ప్రజాశక్తి-మర్రిపాడు:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. మండల స్థాయి పరీక్షల్లో మొదటి స్థానం నిలిచిన జట్టు జిల్లా స్థాయిలో జరిగే ప్రతిభా పరీక్షకు అర్హత సాధిస్తారని జెవివి నాయకులు వేముల పెంచల య్య అన్నారు. ఈ పరీక్షల్లో సందవరం మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యాలయం, మర్రిపాడు చిలకపాడు పొంగూరు ఉన్నత పాఠశాలల నుండి పాఠశాల స్థాయిలో ప్రతిభ చూపిన 8 9 10 తరగతుల విద్యార్థులు ఐదు జట్లు పాల్గొన్నారు చిలకపాడు హైస్కూల్ విద్యార్థులు అధిక మార్కులు సాధించడంతో జిల్లా స్థాయికి ఎంపిక చేశామన్నారు. ఎంపికైన విద్యార్థులు పాల్గొన్న విద్యార్థులకు గ్రంథాలయ బాండా గారి నారాయణ రావు సహకారంతో ప్రోత్సాహక బహుమతులను ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మలత, ఉపాధ్యాయులు

# కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె


అనంతసాగరంలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

**ప్రజాశక్తి-సీతారామపురం**

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలంటూ చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 10వ రోజుకు చేరింది. తహశీల్దార్ కార్యాల యం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రజాశక్తి వరికుంటపాడు**

అంగన్‌వాడీల సమ్మె గురువారం 10వ రోజుకు చేరుకుంది. తహశీల్దార్ కార్యాల యం నుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్ వద్దకు చేరుకొని జాతీయ రహదారిపై అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించి నినాదాలు చేశారు. దీంతో కొంతసేపు వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా సిఐటి మండల కార్యదర్శి మట్టి హరి నారాయణ మాట్లా డారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్ రజియా, కార్యకర్తలు ఆయాలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-వెంకటాచలం**

అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 10వ రోజు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్ర మంలో అంగన్వాడీ కార్మికులు స్వర్ణలత, బి.అమర జ్యోతి, సిహెచ్.రమాదేవి, డి.సంపూర్ణ, సిహెచ్.విజయ, బి. పుష్పవేణి, సిఐటియు నాయకులు ఓ.వి.కష్ణయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-అనంతసాగరం**

అంగన్వాడీల నిరవధిక సమ్మెకు సిపిఎం మండల కమిటీ సభ్యులు డాక్టర్ సుబ్బరాయుడు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు ప్రమీల ,జ్యోతి, వసంత తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిడిపిఓ ఆఫీస్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడారు. కార్యక్ర మ ంలో యూనియన్ నాయకులు సునీత, లక్ష్మీ, వసుంధర, నూర్జహాన్, భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కోవూరు**

కోవూరు అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసు ఎదుట 10వ రోజు దీక్షలు జయప్రదం జరిగాయి. శ్రామిక మహిళా సంఘం నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో ఎల్వి శేషమ్మ, సుజాతమ్మ, విజయమ్మ, అరుణ, సిఐటియు సంఘం నాయకులు గోనె దయాకర్, గండవరపు శేషయ్య, ఆఫ్రోజ్, మణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-కావలిరూరల్**

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె నేడు పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పట్టణంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రఘురామమ్మ, సుభాషిని, వజ్రమ్మ, మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టి.మాల్యాద్రి, వై.కష్ణమోహన్, జి.మధు సూదన్ రావు, పి.తిరుపాలు, అంగనవాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**

అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ పదవరోజు సమ్మెలో భాగంగా కళ్ళకి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సమ్మెకు సంఘీభావం తెలిపేందుకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వ రరావు, జిల్లా కార్యదర్శి జి.దయాకర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్వాడీలకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం అంగన్వాడీలను ఉద్దేశించి యుటిఎఫ్ నాయకులు మాట్లాడారు.కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా, మండలం ప్రధాన కార్యదర్శి రాజగోపాల్, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ సికందర్, జిల్లా ఆటో యూనియన్ నాయకులు మారుబోయిన రాజా, ముత్తు కూరు మండల సిఐటియు నాయకులు గడ్డం అంకయ్య, ఇందుకూరుపేట మండల సిఐటి యు నాయకులు చాంద్ బాషా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, దయాసాగర్,వెంకయ్య పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఉదయగిరి**

10వ రోజు అంగన్వాడీలు దుకాణాల వద్ద బిక్షాటన చేపట్టారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం 10వ రోజు నిరవధిక సమ్మెను కొనసా గించి ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా అంగన్వాడీలపై దౌర్జన్యం భయభ్రాం తులకు గురి చేయడం జగన్ ప్రభుత్వానికి సరికాదని సిఐటియు గా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ప్రమీల, నాయకులు రమాదేవి, అంగన్‌వాడీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్**

పట్టణంలోని అంగన్వాడీలు వివిధ రూపాలలో ఆందోళన కొనసాగించారు. ప్రభు త్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ లు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి పదవరోజుకు చేరుకుంది. యూనియన్ నాయకురాలు పి. రాధమ్మ మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య , సిఐటియు గౌరవ అధ్యక్షులు కొప్పోలు డేవిడ్ రాజు, జిల్లా కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంట లక్ష్మీపతి , అంగన్వాడి సెక్టర్ లీడర్లు కె. రమణమ్మ, శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ , విజయలక్ష్మి, కామేశ్వరి, వెంకట రమణమ్మ , జమీల , విజయమ్మ, మస్తానమ్మ , విజయభారతి , పద్మావతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్ పేట , సంగం, చేజర్ల, మండలాల అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-బిట్రగుంట**

గత కొన్ని రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తల కనీస వేతనం ప్రభుత్వం వెంటనే పెంచాలని బోగోలు సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి కోరికల డిమాండ్ ప్రభుత్వం దష్టికి తీసుకొని వెళ్లేందుకు గురువారం తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరి మాట్లాడారు.కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షులు ఎస్.కె అన్వర్ బాషా, నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్** : రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికి సూపర్ హీరో అని, ప్రతిపక్షాలు నిర్వహించే ఫ్లాప్ షోలతో ప్రజలు విసిగిపోయారని, అసలు వారిని నమ్మే స్థితిలో లేరని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సిఎం జన్మదినోత్సవం సందర్భంగా నోవా బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రక్తదానం చేశారు. ఆయనతో పాటు భారీగా నాయకులు, అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రక్తదాన శిబిర నిర్వాహకులను, రక్తదాతలను అభినందించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రధాన దష్టి సారించి అందులో అనేక సంస్కరణలను తీసుకొచ్చారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లోని బాధితులకు రూ.12.80 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, ఐవి రమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి , వల్లభనేని రాజేంద్ర నాయుడు, కొరిసిపాటి హరి కిషోర్ రెడ్డి, సయ్యద్ జమీర్, కొండా వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ఎంపీపీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో రక్తదానం చేస్తున్న ఎంఎల్ఎ మేకపాటి

**ప్రజాశక్తి-ఉదయగిరి**: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో వాడవాడలా సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం పంచాయతీ బస్టాండులో 51 కిలోల కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు, షేక్ గాజుల తాజుద్దీన్, చేజర్ల సుబ్బారెడ్డి, అలి అహ్మద్, బాలిపోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఉదయగిరిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

**పజాశక్తి-కావలి**: కావలి టౌన్ ముసునూరు 14 వార్డ్‌లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కావలి ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహించారు.14 వార్డ్ ముసునూరు గ్రామంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి, కీర్తిశేషులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. తదుపరి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. క్యాంప్ కార్యక్రమంలో బ్లడ్ డొనేట్ చేస్తున్న యువతను నాయకులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అభిమానులకి కేక్ తినిపిం చారు.ఈ సందర్భంగా రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51జన్మదిన వేడుకలు ముసునూరులో నిర్వహించినందుకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు.కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌ఛార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


కావలిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-సీతారామపురం**: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు సీతారామపురం బస్టాండ్ సెంటర్లో మాజీ జెడ్పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీతారామపురంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో వైసిపి గెలుపు సీతారామపురం నుండే ప్రారంభమవుతుందన్నారు. అనంతరం గురువారెడ్డి,అల్లూరు రాజులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గం నుంచి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని పార్లమెంట్ సభ్యుడిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట**: ఆంధ్రప్రదేశ్ కు శాశ్వత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్ పేర్కొన్నారు. గురువారంముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండలంలోని కుడితిపాలెం గ్రామంలో వైసిపి మండల కన్వీనర్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో యువత పాల్గొని వందమందికి పైగా రక్తదానం చేశారు.అనంతరం కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కుడితిపాలెం సర్పంచ్ నాయుడు సురేష్ మాట్లాడారు.కార్యక్రమంలో మెట్ట వెంకటరామిరెడ్డి, దేవిరెడ్డి ప్రసాద్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి ఫణీంద్ర నాయుడు, పంబాల జనార్దన్ రెడ్డి, మహిధర్ రెడ్డి, సాబ్జాన్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-జలదంకి**: మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జలదంకి బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కు మదన్మోహన్ రెడ్డి, దామెర్ల దేవదాసు, గండు కష్ణారెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచులు రావి ప్రసాద్ నాయుడు, బోడి మల్ల కష్ణారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాశక్తి-విడవలూరు**: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కత్తిరించి సంబరాలు నిర్వహిం చారు. కార్యక్రమంలో జెడ్పిటిసి లక్ష్మయ్య, నవీన్ రెడ్డి, పాశంశ్రీహరిరెడ్డి, కొండూరు వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ భావనమ్మ, తిరుపతయ్య, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**: ఆత్మకూరు ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో రీజినల్ స్థాయి ఇంటర్, పాలిటెక్నికల్ కళాశాలల విద్యార్థులకు స్పోర్ట్స్, గేమ్స్ నిర్వహించారు. మీట్ తిరుపతి ఆర్జెడి నిర్మల్ కుమార్ ప్రియా చే ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా ఒక్కొక్క జిల్లాలో ఇంటర్ పాలిటెక్నికల్ కళాశాలల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. పోటీలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు తెలిపారు. జోనల్ ప్రిన్సిపల్ సుధాకర్ రావు, పలు కళాశాల పీడీలు , వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, వెంకటకష్ణ, సందాని, షరీఫ్, సుభాష్, శ్రీదేవి, శైలజ, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా సైన్స్ ఫెయిర్‌కు ముగ్గురు ఎంపిక

**ప్రజాశక్తి-ఉదయగిరి**: ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో జరిగిన సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ప్రదర్శన లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్లో 27 మంది ప్రదర్శన లలో ఉత్తమ ప్రతిభ కనపరచగా వారిలో ముగ్గురు ప్రదర్శన లను 23 న జిల్లా ప్రదర్శన కు ఎంపిక చేశారు.

## ఉచితంగా మందులు అందజేత

**ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్**: పట్టణంలోని వందూరుగుంట ప్రాంతంలో మెదడు సమస్య వ్యాధితో బాధపడుతూ మంచాన పట్టిన నాగమల్లేశ్వరికి డాక్టర్ వింజం దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఆర్నెల్లు సరిపడా మందులను ఆత్మకూరు లోని శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల ఎండి డాక్టర్ ప్రణీత్.. అందజేశారు. ఆరోగ్య సమస్యపై వార్త కథనాల్లో వచ్చిన విషయాన్ని గ్రహించి ఇటీవల వారి ఇంటికి వెళ్లి వారికి కావాల్సిన నిత్యావసర సరుకులను అందజేశారు. వీరి వెంట స్థానిక వార్డు కౌన్సిలర్ గంధళ్ల వేణు ,హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**ప్రజాశక్తి-ఇందుకూరుపేట:**: మండలంలోని నరసాపురం గ్రామం వద్ద ప్రమాదవశాత్తు బుల్లెట్ బండి గోడకు గుద్దుకొని ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. బుజబుజ నెల్లూరుకు చెందిన గిరీష్ (34) గత రాత్రి మైపాడు సముద్ర తీరాన స్నేహితులతో కలిసి పార్టీ ముగించుకొని ఉదయం 5:30 గంటల సమయంలో మైపాడు సముద్ర తీరం నుంచి నెల్లూరుకు బయలుదేరాడు. మార్గమధ్యలో నర్సాపురం దగ్గర బైకు అదుపుతప్పి ఎదురుగా ఉన్న గోడను ఢీకొంది. దీంతో మతుడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రెవెన్యూ సహాయకుల నిరసన

**ప్రజాశక్తి-ఉదయగిరి**: సమస్యల పరిష్కారం కోసం విఆర్ఎలు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం విఆర్ఎల సంఘ అధ్యక్షులు దుగ్గయ్య మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తూ, అనునిత్యం ప్రజా సమస్యలు పరిష్కరించడం ప్రజలకు అందుబాటులో ఉంటు న్నారు. పేరుకు మాత్రం పార్ట్ టైమ్ ఉద్యోగులు, కానీ రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. భూ సర్వేలో కీలకంగా పనిచేస్తు 2017 మార్చి 24వ తేదీన ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి వీఆర్ఏ ల దీక్ష శిబిరంలోకి వచ్చి అధికారంలోకి రాగానే సమస్యలు తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిం చారు. సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టా మన్నారు. కార్యక్రమంలో గడ్డం నాగేశ్వరరావు, విఆర్ఎలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచాలి

**ప్రజాశక్తి-కావలి**

కావలి నలంద హై స్కూల్‌లో ప్రయివేటు పాఠశాలల సమావేశం గురువారం మధ్యాహ్నం 03:30 గంటలకు కావలి గాయత్రీనగర్ నలంద హై స్కూలులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధు లుగా రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థు లకు "కీర్తి శేషులు మనోహర్ రెడ్డి టాలెంట్,సెర్చ్ఎగ్జామినేషన్ "నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్ష జనవరి 10వ తేదీన పాఠశాల స్థాయిలోనూ జనవరి 30వ తారీఖున నియోజకవర్గ స్థాయిలోనూ,ఫిబ్రవరి 4వ తారీఖున జిల్లాస్థాయిలోనూ ఎగ్జామును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## వైసిపి సేవాదళ్ జిల్లా సెక్రటరీగా 'నెల్లూరు'

**ప్రజాశక్తి-కావలి**: పట్టణ వైసీపీ ప్రచారకమిటీ అధ్యక్షులు నెల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డిని జిల్లా వైసీపీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అధిష్టానం గురువారం నియమిం చింది. కావలి ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి వెంకటేశ్వర్లు రెడ్డి అనుంగు అను చరుడు. అయన భార్య నెల్లూరు సీతారావమ్మతో కలిసి 25వ వార్డు అభివద్ధికి చేసిన సేవల వల్ల ప్రజలు తమకు అన్ని సౌకర్యాలు లభిం చాయని హర్షం వ్యక్తం చేశారు.. తనకు ఇంతటి ఉన్నంతమైన పదవి లభించే ందుకు సిఫార్సు చేసిన ఎం ఎల్ఎ రామిరెడ్డికి, వైసీపీ జిల్లా అధ్యక్షులు, ఎం.పి. వేమిరెడ్డి ప్రభాకర రెడ్డికి, ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డికి నెల్లూరు కతజ్ఞతలు, ధన్య వాదాలు తెలిపారు.



## పత్రిక ప్రతులు దగ్ధం

**ప్రజాశక్తి-కావలి**: బుధవారం జరిగిన నారా లోకేష్ యువగళం ముగింపు సభ లో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ' జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, నట సింహం నందమూరి బాలకష్ణ, తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. గురువారం ఆంధ్రజ్యోతి పత్రిక మా దైవం నందమూరి బాలకష్ణపేరు గాని, ఫొటో గాని లేకపో వడం అత్యంత ధారుణం!ఎందుకు ఈ వివక్ష ? కోట్లాది అభిమానుల మనో భావాలు దెబ్బ తిన్నవి.కనుక ఆంధ్రజ్యోతి యజమానులు మూల్యం చెల్లించుకోకతప్పదని అభిమానులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రతులను కాల్చడం జరిగింది. కార్యక్రమంలో నందమూరి బాలయ్య అభిమానులు చవల రామ కష్ణ, నక్కాకష్ణ, అక్కిలిగుంట సూర్యప్రకాష్, మద్దూరి రవి యాదవ్, తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి జెండా ఆవిష్కరణ

**ప్రజాశక్తి-కావలి**: పట్టణం వాయునందన ప్రెస్ వీధి సచివాలయంలో గురువారం శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆదేశాల తో 33 ,37 వార్డులకు సంబం ధించి "వై ఏపీ నీడ్స్ జగన్" అనే కార్యక్రమం 37వ వార్డ్ ఇన్‌ఛార్జి దామిశెట్టి సుధీర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, కనుపర్తి రాజశేఖర్, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, షేక్ షా హుల్, కుందుర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## జగన్ అనుమతిస్తే పోటీ చేస్తా

**ప్రజాశక్తి-కావలి**: అలిండియా ఎస్.సి, ఎస్.టి.వెల్ఫేం "అసోసి యేషన్,లో గత 10 ఏళ్లుగా ఎస్.సి, ఎస్.టి, బడుగు, బలహీనవర్గాల సమస్యల కోసం అహర్ని శలు పనిచేశానని, వై.సి.పి.కి అభిమానినని జగన్ తనకు అవకాశమిస్తే, ఎంఎల్ఎగాని ఎంపి గాని పోటీ చేయాలను కుంటున్నానని, తనకు అవకాశం కల్పించాలని ఇ.వి. ఎం. రాజ్ కుమార్, అనే రిటైర్డ్ గ్రూప్ -1ఆఫీసర్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక ఎస్.సి., ఎస్.టి.వెల్ఫేర్ అసోసియేన్ కార్యాలయంలో జరిగిన జగనన్న జన్మదిన వేడుకలో ఆయన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దావులూరు శ్యాంసన్ తో కలిసి పాల్గొని కేక్ కత్తిరించారు. ఈ సందర్భంగా అయన విలేకరులతో మాట్లాడారు. తిరుపతి పార్లమెంట్‌కు గతంలో జరిగిన బై ఎలక్షన్ లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశానన్నారు. ఆ ఎలక్షన్లో తనకు 8,750 ఓట్లు వచ్చాయని తెలిపారు. ఈ దఫా తనకు వైసిపిలో పోటీ చేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కల్పించాలని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అయన మిత్రుడు తాటిపర్తి రూబెన్, దావులూరు శ్యాంసన్, ఎన్. రవినాయుడులు పాల్గొన్నారు.



## ప్రీ క్రిస్మస్ వేడుకలు

**ప్రజాశక్తి-బిట్రగుంట**: ప్రపంచ శాంతి కోసం ప్రజల మంచి చేయడానికి ఏసుక్రీస్తు జన్మించాడని పిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి సుధాకర్ పేర్కొన్నారు. బోగోలు మండలం, హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఏర్పాటుచేసిన మినీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.